Estd. 1938
ఆంధ్రప్రభ
Andhraprabha
Journalism first!
తెలంగాణ • ఆంధ్రప్రదేశ్
స్మార్ట్ ఎడిషన్
Evening 6 pm
బుధవారం
25-10-2023

తెలంగాణ సమాజాన్ని సరిగ్గా అంచనా వేయకుండానే రంగంలోకి దిగిన స్వర్గీయ వైఎస్సార్ కుమార్తె షర్మిల దారుణంగా విఫలమయ్యారు! ఆమె అసలు గురే లేనిబాణంగా మారిపోయారు! ఎన్నో పోరాటాలతో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో ఆమె క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోలేకపోయారు. సామాజి కంగా మమేకం కాలేకపోయారు. కారణాలు ఏమైనప్పటికీ ఆమె సోదరుడు, ఏపీ సీఎంతో విభేదించి తెలంగాణలో పార్టీని స్థాపించారు. కానీ, తగు వ్యూహాలు, ప్రణాళికలు లేకుండానే ఆమె పాదయాత్ర మొదలుపెట్టారు. కేవలం అధికారపక్షం బీఆర్ఎస్‌పైనా, ముఖ్యంగా సీఎం కేసీఆర్ పైనే విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. మొదట్లో ఆమెకు మంచి ఆదరణ కనిపించినా రానురాను జనం దూరమయ్యారు. క్రమేణా కిందిస్థాయి నేతలు కూడా దూరమయ్యారు! ఆమె చేసిన ప్రసంగాలే ఆమెను దెబ్బతీశాయి!

# గురితప్పిన.. బాణం!

## స్పష్టతలేని గమ్యం.. అపరిపక్వ విధానాలు

- షర్మిల అవగాహన లేమి..
- రాజకీయ ఆటలో బలి
- కుటుంబ ప్రతిష్టకూ దెబ్బ
- విజయమ్మను బరిలోకి లాగడమేంటని ప్రశ్నలు

పక్కా ప్రణాళికలు లేకుండానే పాదయాత్రలు

సీఎం కేసీఆర్ టార్గెట్‌గానే రాజకీయ ప్రసంగాలు

సోదరుడు ఏపీ సీఎం జగన్‌తోనూ విభేదాలు



2లో..

# హస్త వికాస.. కుట్ర!

## కోమటిరెడ్డి కోవర్ట్ ఆపరేషన్ సక్సెస్!

2లో..

రక్తికట్టిస్తున్న రాజగోపాల్ ఎపిసోడ్
**బీజేపీని మట్టికరిపించే వ్యూహం**
హస్తిన ఓకే అనడంతో బ్రదర్స్ రాజకీయాలు
మునుగోడు నుంచే కోవర్ట్ ఆపరేషన్
రెచ్చగొట్టి తుస్సుమన్న నేతలు
**మండిపడుతున్న బీజేపీ శ్రేణులు**

తెలంగాణలో బీజేపీని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ చాలా ముందుగానే కోవర్ట్ ఆపరేషన్‌కు తెరలేపిందని పొలిటికల్ అనలిస్టులు అంటున్నారు. దీనికి సంబంధించి ఈ మధ్య జరిగిన పలు సంఘటనలను వారు ఎగ్జాంపుల్స్‌గా చూపుతున్నారు. మునుగోడు ఉప ఎన్నికకు ముందు నుంచే ఈ ఎత్తుగడకు జీవం పోశారని అంటున్నారు. కాంగ్రెస్‌పై రకరకాల ఆరోపణలు చేసి పార్టీని వీడి బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇప్పుడు రాజకీయ విమర్శలకు సెంటర్ పాయింట్‌గా మారిపోయారు.



# సునితాకే నర్సాపూర్

## బీ ఫామ్ అందించిన సీఎం కేసీఆర్

- మదన్ రెడ్డికి మెదక్ ఎంపీ టికెట్ హామీ
- బీఆర్ఎస్‌లో ముగిసిన నర్సాపూర్ వివాదం

3లో..





2లో..

# ఢిల్లీలో పవన్ మంతనాలు

## పొత్తులపై బీజేపీ అగ్రనేతలతో భేటీ

అమిత్ షా, నడ్డాతో చర్చించనున్న జనసేనాని

# వాళ్లిద్దరూ లిక్కర్ కింగులే!

వైసీపీ నేతలదే కీలకపాత్ర

- డిస్టలరీల కైవశంలో విజయసాయిరెడ్డి.. మిథున్ రెడ్డి
- అదాన్ , ఎస్పీవై అగ్రస్ వెనుక వీరిద్దరే
- 16 సంస్థల ఆధీనంలో 74 శాతం సరఫరా
- ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధరేశ్వరీ ఆరోపణలు

2లో..

# కాంగ్రెస్ కు ఓటేస్తే మూడు గంటల కరెంటు!

## బీఆర్ఎస్ కు ఓటేస్తే 24 గంటల కరెంటు

దగుల్ బాజీ కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే రైతులకు 3 గంటల కరెంటు మాత్రమే వస్తుందని, బీఆర్ఎస్ అధికారంలో ఉంటేనే 24 గంటల కరెంటు వస్తుందని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సి.సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తిలు బీఆర్ ఎస్‌లో చేరగా.. కండువా కప్పి వారిని కేటీఆర్ పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో ఒక్కసారి చాన్స్ ఇవ్వండి అని ప్రాధేయపడితే ప్రజలు నమ్మి ఓటు వేసిన ఖర్మానికి నాలుగు నెలలకే రోడ్లపైకి రావలసిన పరిస్థితి నెలకొందన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధును 16000 పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛన్లను 6 వేలకు పెంచుతున్నామన్నారు. గ్యాస్ సిలిండర్ 400కే అందిస్తామ న్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంగా మార్చామని, మరోసారి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

**ఒక్క చాన్స్ అని కర్నాటక ప్రజలను మోసగించారు..**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

